RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

హైదరాబాద్ | సంపుటి : 1 | సంచిక : 314 | శనివారం | 18 - 05 - 2024 | పేజీలు : 4 | వెల : 5.00

## అత్తా, భర్తపై దాడి చేయించిన భార్య



2





# మారణహోమానికి ఫుల్‌స్టాప్ ఎప్పుడు

☐ 223 రోజులకు చేరిన ఇజ్రాయెల్, పాలస్తీనాల మధ్య యుద్ధం

☐ ఇజ్రాయెల్ దాడుల కారణంగా గాజాలో మృతిచెందిన వారి సంఖ్య 34,736

ఈ మారణహోమం మరో ప్రపంచయుద్ధంగా మారకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి దేశం మీదా ఉందని విజ్ఞప్తి చేస్తోన్న ఐక్యరాజ్యసమితి

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : పశ్చిమాసియాలో ఇజ్రాయెల్, పాలస్తీనాల మధ్య మొదలైన యుద్ధం 223 రోజులకు చేరింది. ఈ ఏడున్నర నెలల మారణహోమాన్ని ఆపేందుకు ఈజిప్టు, ఖతార్ ప్రతినిధుల మధ్యవర్తిత్వంలో ఈజిప్టు రాజధాని కైరోలో ఇటీవల చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో కాల్పుల విరమణ ఒప్పందానికి పాలస్తీనా ఉగ్రవాద సంస్థ.. హమాస్ సమ్మతి తెలపడంతో ఇక యుద్ధం ముగిసి, శాంతి నెలకొంటుందని అందరూ భావించారు. కానీ, అంతలోనే చర్చల నియమాలకు నీళ్లొదిలిన హమాస్, కీరమ్ షెలోమ్ సరిహద్దు క్రాసింగ్‌పై క్షిపణి దాడి చేసింది. ఈ దాడిలో ముగ్గురు ఇజ్రాయెల్ సైనికులు బలికావడం, తామే ఈ దాడి చేశామని హమాస్ ప్రకటించుకోవటంతో ఇజ్రాయెల్ తీవ్రంగా ప్రతిస్పందించింది. ‘ ఇక.. ఏ దేశం అండగా నిలిచినా, నిలవకున్నా..ఏ అంతర్జాతీయ సంస్థ మమ్మల్ని వెలివేసినా మా దేశాన్ని మేమే రక్షించుకోకుండా ఎవరూ ఆపలేరు’ అంటూ ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహూ భీకర ప్రకటన చేశారు. దానికి కొనసాగింపుగా, గాజాకు ఆహారం, ఇతర మానవతా సాయం అందించే ఏకైక మార్గాన్ని మూసివేయాలని ఆయన ఆదేశించారు. మంగళవారం తెల్లవారుజాము సమయానికి ఇజ్రాయెల్ వాయుసేన భీకర దాడికి దిగి, రఫా-ఈజిప్టు సరిహద్దుకు ఆనుకుని ఉన్న పాలస్తీనా వైపు ప్రాంతాన్ని స్వాధీనం చేసుకుంది. ఇజ్రాయెల్ దాడుల కారణంగా గాజాలో మృతిచెందిన వారి సంఖ్య 34,736కి చేరిందని, మరో 78 వేల మంది గాయాల పాలయ్యారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది.తమ దేశంపై జరిగిన దాడికి తాము దీటుగా స్పందించామని, బాధిత దేశంగా ఉన్నప్పటికీ తాము ఖతార్, ఈజిప్ట్ దేశాల మధ్యవర్తిత్వాన్ని హుందాగా తాము అంగీకరించి చర్చలకు సిద్ధపడ్డామని, కానీ, హమాస్ మాటతప్పి తమమీద తాజాగా దాడిచేయటంతో చర్చల మీద తమకున్న ఆశలు ఆవిరయ్యాయని నెతన్యాహూ ప్రకటించారు. ఇంకా శాంతి, సంయమనం అంటూ గాజా నుంచి తాము వెనక్కి వస్తే,

2

## ఈడీ దుర్మార్గంగా వ్యవహరిస్తోంది

### - కవితతో భేటీ అయిన ఆర్ఎస్‌పి



ప్రభాత సూర్యుడు : న్యూఢిల్లీ : లిక్కర్ స్కామ్ కేసులో అరె స్టైన కవిత ఛాలా ధైర్యంగా ఉన్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం నాడు ఆయన తీహార్ జైల్లో కవితను ములాఖత్ అయ్యా రు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాజకీయ దురుద్దేశంతోనే కవితపై లిక్కర్ స్కామ్ కేసు

2

## తెలుగు రాష్ట్రాలకు 5 రోజులు కుండపోతే



ప్రభాత సూర్యుడు : హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాలను అలర్ట్ చేసింది వాతావరణశాఖ. రానున్న ఐదురోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయంటూ హెచ్చరించింది. పలు జిల్లాల్లో ఎల్లో హెచ్చరిక జారీచేసింది. ఉరుములతో కూడిన భారీ వర్షాలు

2

## ఆర్టీసీకి ఎన్నికల ఆదాయం




2

ప్రభాత సూర్యుడు : హైదరాబాద్ : లోక్‌సభ ఎన్నికలు టీఎస్ఆర్టీసీకి భారీగా ఆదాయం తెచ్చిపెట్టాయి. ఎన్నికల సమయంలో 3,500 పైచిలుకు బస్సులను రెండు తెలుగు రాష్ట్రాలకు ఆర్టీసీ నడిపించింది. తెలంగాణలో సుమారు 1,500 బస్సులు, ఆంధ్రప్రదేశ్‌కు దాదాపు వెయ్యికి పైగా బస్సులను తిప్పింది. జేబీఎస్, ఎంబీబీఎస్ వంటి ప్రధాన బస్టాండ్‌లతో పాటు ఎల్బీనగర్, ఉప్పల్, కూకట్‌పల్లి, మియాపూర్,

## కొరడాఝుళిపిస్తున్న ఏసీబీ

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : ఏసీబీ అధికారులు మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నారు. లంచం తీసుకుంటున్న అధికారులకు చుక్కలు చూపిస్తున్నారు. రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో గురువారం ఒక్కరోజే ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులు లంచాలు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కారు. వీరిలో ఒకరు వ్యవసాయ శాఖకు చెందిన వారు కాగా.. మరో ఇద్దరు విద్యుత్ శాఖకు చెందినవారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెంలో ఓ రైతు నుంచి లంచం డిమాండ్

3




## ల్యాండ్ వివాదంపై హైకోర్టుకు ఎన్టీఆర్

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : ఆర్ఆర్ఆర్ సినిమాతో పాన్ ఇండియా స్టార్ హీరోగా ఎదిగిన మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్.. ఓ ల్యాండ్ వివాదంపై హైకోర్టును ఆశ్రయించారు. సుంకు గీతలక్ష్మి అనే మహిళ నుంచి 2003లో ఒక స్థలాన్ని కొనుగోలు చేశారు. ఆ సమయంలో స్థలంపై ఒక బ్యాంకులో లోన్ ఉన్నట్లు చెప్పింది గీత. దానిని క్లియర్ చేసి.. స్థలాన్ని కొనుగోలు చేశారు ఎన్టీఆర్. కానీ ఆ తర్వాత 3,4 బ్యాంకులు తమ వద్ద లోన్ తీర్చకపోవడంతో ఆ



2

# మారణహోమానికి ఫుల్ స్టాప్ ఎప్పుడు

హమాస్ దళాలకు తిరిగి పుంజుకునేందుకు తగిన సమయం దొరుకుతుందని, దీంతో వారుఅనతి కాలంలో మళ్లీ సాయుధ, మిలిటరీ సంపత్తిని పెంపొందించుకుని, తమపై దాడికి దిగుతారనేది నెతన్యాహూ వాదిస్తున్నారు. ఈ క్రమంలోనే రఫాపై దాడికి ఇజ్రాయెల్ మంత్రివర్గం ఏకగ్రీవ ఆమోదం తెలపడంతో.. ఇజ్రాయెల్ సేనలు రఫా దిశగా సాగిపోతున్నాయి. ఇప్పటికే గాజాస్ట్రిప్ వైపున ఉన్న రఫా సరిహద్దులను ఆక్రమించుకున్న ఇజ్రాయెల్ సేనలు, హమాస్ స్థావరాలే లక్ష్యంగా దాడులకు రెడీ కావటంతో రఫాలో తలదాచుకుంటున్న లక్షల మంది శరణార్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇజ్రాయెల్ సేనలు వారిని అక్కడి నుంచి ఖాళీ చేయిస్తూ, భీకర దాడికి సిద్ధం కావటం యావత్ ప్రపంచాన్ని కలవరపరుస్తోంది. శాంతి చర్చల కోసం నెలల తరబడి జరిగిన ప్రయత్నాలన్నీ తాజా పరిణామాలతో వృథాగా మారాయి.మరోవైపు రఫాపై ఇజ్రాయెల్ దాడులకు సిద్ధం కావటంతో ఐక్యరాజ్య సమితి తలపట్టుకుంటోంది. యుద్ధం కారణంగా శరణార్థులుగా మారిన వారికోసం ఐక్యరాజ్యసమితి సేకరిస్తున్న ఆహారం, ఔషధాలు వంటవన్నీ రఫాలోని గోదామల్లో నిల్వ చేశారు.గాజా నగరాన్ని నేలమట్టం చేసిన ఇజ్రాయెల్, రాబోయే రోజుల్లో రఫా నగరాన్నీ సర్వనాశనం చేయకుండా ఊరుకోదని అంతర్జాతీయ సమాజం ఆందోళన




చెందుతోందిచర్చలకు హమాస్ దిగిరావటానికి ఇదీ ఒక ప్రధాన కారణంగా ఉంది. మరోవైపు హమాస్ సాయుధులు జనంలో కలసిపోవటంతో వారిని పట్టుకోవటం ఇజ్రాయెల్‌కు తలకు మించిన భారంగా మారుతోంది. తాజా పరిణామాల నేపథ్యంలో కైరోలో నిలిచిపోయిన శాంతి చర్చల పునరుద్ధరణకు చర్చల మధ్యవర్తిగా ఉన్న ఖతార్‌తో చర్చించేందుకు అమెరికా గూఢచారి సంస్థ సీఐఏ డైరెక్టర్ బిల్ బర్సన్ బయలుదేరినట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయి. తాను సైతం చర్చలకు సిద్ధమేనని హమాస్ కూడా అంగీకరించిందని, ఈ మేరకు ఖతార్, ఈజిప్ట్ దేశాల మధ్యవర్తులకు హమాస్ సందేశాన్ని కూడా పంపినట్లుగా కూడా తెలుస్తోంది. ఇజ్రాయెల్ సైతం చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించినా, దాడులు ఆపబోమని తెగేసి చెప్పటమే గాక రఫా నగరం నుంచి పాలస్తీనియన్లు తక్షణం వెళ్లిపోవాలని విమానాల ద్వారా కరపత్రాలను వదలిపెట్టటంతో ఈ చర్చలు ముందుకు సాగవనే భయాలు పెరిగిపోతున్నాయి ఇజ్రాయెల్ తీసుకుంటున్న నిర్ణయాలతో ఇప్పటివరకు ఇజ్రాయెల్‌కు అన్నివిధాలా అండగా నిలిచిన అమెరికా పరిస్థితిలో కుడితిలో పడిన ఎలుకలా మారింది. ఇజ్రాయెల్ కనుక రఫా నగరంలో మారణహోమం సృష్టిస్తే, ఇజ్రాయెల్ మిత్రుడిగా తానూ నిందమోయాల్సి వస్తుందనే భయం ఆ దేశ పాలకుల్లో పెరుగుతోంది. అందుకే తరచూ ఇజ్రాయెల్‌ను హెచ్చరిస్తూ, కొన్ని ఆంక్షలు విధిస్తూ నెతన్యాహూ దూకుడును నియంత్రించేందుకు వైట్‌హౌస్ పెద్దలు నానా తిప్పలు పడుతున్నారు., ఇరుపక్షాలూ వివేకంతో ఆలోచించి, యుద్ధానికి స్వస్తి పలికి, చర్చలకు సిద్ధంకావాలని, ఈ మారణహోమం మరో ప్రపంచయుద్ధంగా మారకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి దేశం మీదా ఉందని ఐక్యరాజ్యసమితి విజ్ఞప్తి చేస్తోంది.

# ల్యాండ్ వివాదంపై హైకోర్టుకు ఎన్టీఆర్




స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు యత్నించారు. గీత ఫేక్ డాక్యుమెంట్లతో ఆయా బ్యాంకుల నుంచి మార్ట్ గెజ్ ద్వారా లోన్ పొందింది.ఈ క్రమంలో జూనియర్ ఎన్టీఆర్ 2019లో ఆయా బ్యాంకుల మేనేజర్లపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. 1996లో ఈ స్థలాన్ని తనఖా పెట్టి ఒక బ్యాంకులో మాత్రమే లోన్ తీసుకున్నట్లు చెప్పిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. 1996లోనే తమ వద్ద గీతలక్ష్మి స్థలం పేపర్లు తాకట్టు పెట్టి లోన్లు తీసుకున్నట్లు బ్యాంకులు ట్రైబ్యునల్ ను ఆశ్రయించగా.. బ్యాంకులకు అనుకూలంగా తీర్పు వచ్చింది.తనను మోసం చేసి స్థలం విక్రయించారని సుంకు గీతలక్ష్మి పై జూనియర్ ఎన్టీఆర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా ఎన్టీఆర్ కు ఆఖీ రావడంతో హైకోర్టును ఆశ్రయించారు. జూన్ 3 లోగా ఆఖీ డాకెట్ ఆర్డర్ ను సబ్మిట్ చేయాలని హై కోర్టు ఆదేశించింది. దీనిపై జూన్ 6వ తేదీన విచారణ చేపట్టనుంది. కాగా.. ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ కొరటాల శివ దర్శకత్వంలో దేవర సినిమా చేస్తున్నారు. రెండు పార్టులుగా వస్తోన్న దేవర.. బిగ్గెస్ట్ యాక్షన్ మూవీగా రూపొందుతోంది. మరోవైపు హృతిక్ రోషన్ హీరోగా తెరకెక్కుతోన్న వార్ 2 లోనూ ఎన్టీఆర్ నటిస్తున్నారు.

# ఈడీ దుర్మార్గంగా వ్యవహరిస్తోంది

నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటారనే నమ్మకంతో కవిత ఉన్నారన్నారు. లాయర్‌కు నోటీసులు ఇవ్వకుండా సీబీఐ అరెస్ట్ చేసిందంటే.. ఎంత దారుణంగా పరిస్థితి ఉందో అర్థం చేసుకోవచ్చునని అన్నారు. ఈ కేసులో రాత్రికి రాత్రే జడ్జిని మార్చేశారని విమర్శించారు ఆర్ఎస్. రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవడానికి ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు పాలసీలు రూపొందిస్తాయని.. అందులో ఉన్నవాళ్ళందరిని దోషులుగా చేరుస్తామంటే ఎలా? అని ఆర్ఎస్ ప్రవీణ్ పేర్కొన్నారు. రైతు చట్టాలు సహా అనేక పాలసీలు మోడీ తీసుకొచ్చారని.. వాటిని ఎవరి ప్రయోజనాలకోసం తీసుకొచ్చారని ప్రశ్నించారాయన. కవిత దగ్గర ఒక్క రూపాయి డబ్బు దొరకలేదని.. పీఎంఎల్ఏ కేసు ఎలా వర్తిస్తుందని ప్రశ్నించారు. అసలు ఈ కేసులో లంచం డిమాండ్ చేసినట్లు ఆధారాలే లేవని.. అలాంటప్పుడు అవినీతి నిరోధక చట్టం ప్రకారం సీబీఐ ఎలా అరెస్ట్ చేస్తుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. వాళ్ల పేర్లు.. వీళ్ల పేర్లు చెప్పండంటూ ఆమెపై అధికారులు ఒత్తిడి తెస్తున్నట్లుగా కవిత చెప్పారన్నారు. ఈడీ దుర్మార్గంగా వ్యవహరిస్తోందని ప్రవీణ్ కుమార్ విమర్శించారు. బీజేపీలో చేరిన వారిపై ఒకలా.. చేరని వారిపై మరోలా సెలెక్టీవ్‌గా ఈడీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. విపక్షాల గొంతు నొక్కేందుకే




సీబీఐ, ఈడీని బీజేపీ వాడుకుంటోందని ప్రవీణ్ కుమార్ ఆరోపించారు.

# అత్తా, భర్తపై దాడి చేయించిన భార్య

ప్రభాత సూర్యుడు : హైదరాబాద్, బేగంబజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో కట్టేల మండీ సమీపంలో భర్త, అత్త పై భార్య బంధువులతో దాడి చేయించింది.ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అత్తను చంపేస్తే ఆస్తి ,ఆమె ఇన్సూరెన్స్ సొమ్ము లు వేస్తాయని ప్లాన్ వేసినట్లు అనుమానిస్తున్నారు. ఇంట్లోకి చొరబడి విచక్షణారహితంగా దుండగులు దాడి చేసారు. డైల్ 100కు ఫోన్ చేసిన స్పందించలేదని బాధితుల తరుపువారు చెబుతున్నారు. స్దానికులు చూస్తుండగానే.. కత్తులు కర్రలతో విచక్షణారహితంగా దాడి జరిగింది. దాడి ఘటన. సీసీటీవీ ఫుటేజ్ లో రికార్డ్ అయింది. తల్లి గంగా కొడుకులు రామేశ్వర్ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# తెలుగు రాష్ట్రాలకు 5 రోజులు కుండపోతే

కురుస్తాయని పేర్కొంది. ఏపీలో ఐదు రోజులపాటు కుండపోత వానలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. కోస్తాంధ్రను ఆనుకుని ఉపరితల ద్రోణి ఏర్పడటం కారణంగా కోస్తాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది వాతావరణశాఖ. దీంతో ఇవాళ ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది వాతావరణశాఖ. ఆయా ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే ఛాన్స్ ఉందని చెప్పింది. అక్కడక్కడా పిడుగులు పడే అవకాశం. నైరుతి రుతుపవనాలు ఈనెల 19 నాటికి దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలు, నికోబార్ దీవులలోకి ప్రవేశించే అవకాశం ఉందని తెలిపింది. దక్షిణ అంతర్గత కర్ణాటక నుండి తూర్పు విదర్భ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉన్న ద్రోణి బలహీన పడటం కారణంగా.. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణములో ఆగ్నేయ గాలులు వీస్తున్నాయని పేర్కొంది. దీని ప్రభావంతో పలు జిల్లాల్లో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. గంటకు 40 నుంచి50




కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది తెలిపింది వాతావరణశాఖ. తెలంగాణలోను వచ్చే 5 రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది హైదరాబాద్ వాతావరణ కేంద్రం. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఇవాళ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబనగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాలల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది. గంటకు 40 నుంచి 50 కి.మీల వేగంతో గాలులతోపాటు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఐదు రోజుల పాటు ఆయా జిల్లాలకు యెల్లో హెచ్చరిక జారీ చేసింది వాతావరణశాఖ.

# ఆర్టీసీకి ఎన్నికల ఆదాయం




ఆరాంఘర్ తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడిపించింది. దీంతో రవాణా సంస్థకు 23 గంటల్లోనే పెద్దఎత్తున ఆదాయం సమకూరింది. పోలింగ్ రోజైన ఈ నెల 13న ఆర్టీసీ బస్సుల్లో 54 లక్షల మంది ప్రయాణించారు. తద్వారా సంస్థకి రూ.24.22 కోట్ల ఆదాయం సమకూరింది. ఇక ఎన్నికల తెల్లారి (14వ తేదీన) 54 లక్షల మంది ప్రయాణించారు. టికెట్ కొనుగోలు చేసిన వారి ద్వారా ఆదాయం రూ.15 కోట్లు సమకూరాయని అధికారులు తెలిపారు. ఇందులో మహాలక్ష్మి ఉచిత ప్రయాణంతో రూ.9 కోట్లు ఉన్నాయని వెల్లడించారు. అయితే ఈ మొత్తాన్ని ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది.



RNI: TELTEL12215
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# వడ్లు కొనుగోలులో కాంగ్రెస్ సర్కార్ విఫలం



- బోగస్ ప్రభుత్వంగా మారిపోయిన రేవంత్ సర్కార్
- ధాన్యాన్ని కొనుగోలు చేయించలేని ఉత్తమ్.. మంత్రి పదవికి రాజీనామా చేయాలి
- బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

ప్రభాత సూర్యుడు :హైదరాబాద్ : కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బీజేపీ ఎమ్మెల్యేలుడిమాండ్ చేస్తున్నారు. శుక్రవారం బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ సర్కార్ బోగస్ ప్రభుత్వంగా మారిపోయిందని విమర్శలు గుప్పించారు. వడ్లు కొనుగోలులో సీఎం రేవంత్ సర్కార్ విఫలమైందన్నారు. ఎప్పుడు పడిపోతుందో.. తెలియని ప్రభుత్వాన్ని రేవంత్ నడుపుతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. తాము కాంగ్రెస్‌తో కాదు.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలే బీజేపీతో టచ్‌లో ఉన్నారన్నారు. సివిల్ సప్లై శాఖామంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి విఫలమన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేయించలేని ఉత్తమ్.. మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఉత్తమ్‌కు రైతాంగ సమస్యలపై అవగాహన లేదన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్, జగ్గారెడ్డి మాటలకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. వడ్లు కొనుగోలులో రైస్ మిల్లర్లు రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. రైస్ మిల్లర్లు రైతులను బెదిరించటాన్ని ఖండిస్తున్నామన్నారు. ఎన్నికలు అయ్యాక.. సన్న బియ్యానికి మాత్రమే రూ.500 బోనస్ ఇస్తామనటం అన్యాయమని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కొరడాఝుళిపిస్తున్న ఏసీబీ

మొదటిపేజీ తరువాయి

చేసిన ఎన్పీడీసీఎల్ ఏఈని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అశ్వారావుపేటకు చెందిన రైతు కొనకళ్ల జనార్దన్ తనకు మద్దికొండలో ఉన్న పొలానికి విద్యుత్ కనెక్షన్, ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు కోసం మీసేవా కేంద్రం ద్వారా రూ.లక్ష చలానా తీసి విద్యుత్ శాఖకు చెల్లించారు. అయితే, 2 నెలలు గడుస్తున్నా అధికారులు స్పందించలేదు. మరో రూ.లక్ష లంచం ఇవ్వాలని ఎన్పీడీసీఎల్ ఏఈ ధరావత్ శరత్ డిమాండ్ చేశారు. ఈ క్రమంలో విసిగిపోయిన రైతు కుమారుడు ఆదిత్య ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ క్రమంలో సదరు అధికారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకునేందుకు ఏసీబీ అధికారులు వల పన్నారు. గురువారం సాయంత్రం స్థానిక పేపర్ మిల్లు సమీపంలో ఆదిత్య నుంచి ఏఈ శరత్ లంచం తీసుకుంటుండగా.. అప్పటికే అక్కడ మాటు వేసిన ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

– నల్గొండ జిల్లాలో.. అలాగే, రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలం వనస్థలిపురానికి చెందిన రైతు రవిసూర్యనారాయణకు నల్గొండ జిల్లా చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లిలో వ్యవసాయ భూమి ఉంది. పొలానికి, ఇంటికి విద్యుత్ కనెక్షన్ తీసుకోవడానికి 2022లో డీడీలు తీసి చింతపల్లి సబ్ స్టేషన్ లో అందించారు. అనంతరం మల్లారెడ్డిపల్లిలోని ఆర్టిజన్ ఉద్యోగి నడింపల్లి వేణుకుమార్ ను సంప్రదించగా.. కనెక్షన్ ఇచ్చేందుకు రూ.50 వేలు డిమాండ్ చేశారు. మొదట రూ.20 వేలు పని పూర్తైన అనంతరం రూ.30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో బాధిత రైతు ఏసీబీని ఆశ్రయించారు. ఒప్పందం మేరకు గురువారం చింతపల్లిలోని సాయిబాబా దేవాలయం వద్దకు వస్తే డబ్బులిస్తానని వేణుకుమార్ ను రైతు రప్పించారు. అక్కడ రూ.20 వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

– వ్యవసాయ ఉద్యోగి సైతం అటు, నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం సాలూర క్యాంపు గ్రామానికి చెందిన వంగ నరేశ్.. మెదక్ జిల్లా నర్సాపూర్ లో ఎరువుల దుకాణం ఏర్పాటు చేసేందుకు ట్రేడ్ లైసెన్స్ కోసం ఈ ఏడాది మార్చిలో వ్యవసాయాధికారి అనిల్ కుమార్ కు దరఖాస్తు చేశారు. అయితే, ఈ అర్జీని ఉన్నతాధికారులకు నివేదించేందుకు సదరు ఉద్యోగి రూ.30 వేలు లంచం డిమాండ్ చేశారు. కాగా, నరేశ్ అప్పట్లోనే ఏసీబీని సంప్రదించగా.. ఉద్యోగి అనిల్ కదలికలపై నిఘా పెట్టారు. గురువారం నర్సాపూర్ లోని రైతు వేదికలో లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు.

– టోల్ ఫ్రీ నెంబర్ ఇదే.. ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా లంచం అడిగితే.. అది ఎక్కువా, తక్కువా అని ఆలోచించొద్దని.. తమ టోల్ ఫ్రీ నెంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని ఏసీబీ అధికారులు సూచించారు.

# రూ. 2 లక్షలు ఇచ్చాకే తల్లికి తలకొరివి పెట్టిన కుమారుడు



ప్రభాత సూర్యుడు : హైదరాబాద్ : ఆస్తి పాస్తులు ఉంటే చాలు తల్లిదండ్రులు కూడా అవసరం లేదని రుజువు చేస్తున్న ఘటనలు చూస్తున్నాం. తల్లిదండ్రులు తమ బిడ్డలను ఎంతో ప్రేమానురాగాలతో పెంచి పెద్ద చేస్తారు. కానీ చివరికి అలాంటి తల్లిదండ్రులని పట్టించుకోని దీన స్థితి నెలకొంది. బంగారం, డబ్బుల కోసం చివరకు చనిపోయిన తల్లి అంత్యక్రియలు నిర్వహించకుండా రెండు రోజులు రోజులు ఆపి ఘటన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలోని కందులవారి గూడెం గ్రామంలో వెలుగులోకి వచ్చింది. కందులవారిగూడేనికి చెందిన వేము వెంకటరెడ్డి, లక్ష్మమ్మ (80) దంపతులకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలున్నారు. గతంలోనే లక్ష్మమ్మ భర్త వెంకటరెడ్డి, చిన్న కుమారుడు కూడా చనిపోయారు . దీంతో నేరేడుచర్లలో ఉంటున్న చిన్న కుమార్తె వద్ద గత ఐదేళ్లుగా లక్ష్మమ్మ ఉంటుంది. లక్ష్మమ్మ ఇటీవల కాలు జారి కింద పడింది. దాంతో ఆమెను మిర్యాలగూడలోని ఓ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు . ఆమె పరిస్థితి విషమించడంతో ఇంటికి తీసుకెళ్లండని డాక్టర్లు సూచించారు. దీంతో లక్ష్మమ్మను ఆక్సిజన్ సపోర్ట్‌తో చిన్నకుమార్తె తన ఇంటికి తీసుకెళ్లింది. బుధవారం రాత్రి 9 గంటలకు ఇంటి ముందు ఉన్న వెంచర్ వద్ద అంబులెన్స్ వచ్చి ఆగింది. ఈలోగా లక్ష్మమ్మ కుమారుడు అక్కడికి చేరుకుని.. పెద్దమనుషులతో పంచాయితీ పెట్టించారు. లక్ష్మమ్మను కందులవారిగూడెం తీసుకెళ్లానని చెప్పడంతో.. మిగతా కూతుళ్లు ఆస్తి పంపకాలు తేలే వరకు అంబులెన్స్ కదిలేది లేదని పట్టుబట్టారు. చివరకు రాత్రి 11 గంటల సమయంలో లక్ష్మమ్మ కన్నుమూశారు. మృతదేహాన్ని కందులవారిగూడెం తరలించినా కొడుకు కూతుళ్ల పంచాయితీ మాత్రం ఆగలేదు. లక్ష్మమ్మ గతంలో రూ.21 లక్షల వరకు పలువురికి అప్పులిచ్చారు. ఆమె ఒంటిపై 20 తులాల బంగారు ఆభరణాలున్నాయి. అయితే లక్ష్మమ్మ వైద్య ఖర్చులు భరించిన చిన్నకూతురికి రూ.21 లక్షల్లోంచి రూ.6 లక్షలు ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారు. మిగిలిన రూ.15 లక్షలకు సంబంధించిన పేపర్లను కుమారుడికి అప్పజెప్పారు. 20 తులాల బంగారు ఆభరణాలను ముగ్గురు కూతుళ్లు పంచుకున్నారు. అంతా అయిపోయిందిలే అనుకుంటున్నా సమయంలోనే కుమారుడు కొత్త పేచీ పెట్టాడు. తాను అంత్యక్రియల ఖర్చు భరించలేనని, తనకు డబ్బులిస్తేనే తలకొరివి పెడతానన్నాడు. శుక్రవారం ఉదయం పెద్ద మనుషులు అంత్యక్రియల ఖర్చుకు రెండు లక్షలు ఇప్పియడంతో ఆ పంచాయితీ కొలిక్కి వచ్చింది.

# షాద్ నగర్ కోర్టు కాంప్లెక్ లోక్ అదాలత్ సమావేశం

- పాల్గొన్న జిల్లా లీగల్ సర్వీసెస్ సెక్రటరీ పి.శ్రీదేవి
- లోక్ అదాలత్ నిర్వహణపై పోలీసులకు సూచనలు



రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్, ప్రభాత సూర్యుడు : వచ్చే నెల జూన్ 1వ తారీఖు నుండి లోక్ అదాలత్ ప్రారంభమై జూన్ 8 తారీఖున నిర్వహించనున్న లోక్ అదాలత్ సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజు షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్ నందు రంగా రెడ్డి జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సెక్రటరీ పి.శ్రీదేవి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సమావేశంలో అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు పాల్గొనగా, ఆమె పోలీసు వారికి పలు సూచనలను ఇచ్చారు లోక్ అదాలత్ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న అన్ని కేసులను సత్వరం పరిష్కరించుకొనేలాగా కక్షిదారులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని వారికి సహకరించి కేసులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా సహాయపడాలని ఆమె పోలీసులకు సూచించారు.తరువాత న్యాయవాదులను కూడా కేసుల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ధీరజ్ కుమార్,షాద్ నగర్ ప్రాంత అన్ని పోలీస్‌స్టేషన్ల పోలీస్ ఆఫీసర్లు, కోర్టు పోలీసులు, మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

# రెండున్నర లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



ప్రభాత సూర్యుడు : భూదాన్ పోచంపల్లి : భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని శివారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బాతరాజు శ్రీకాంత్ కు రెండు కిడ్నీలు పనిచేయక తీవ్ర అనారోగ్యానికి గురైన సందర్భంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి తక్షణం రూ. 250000 లో ఎల్ఓసీ మంజూరీ చేయించి శుక్రవారం హైదరాబాద్ లోని తన నివాసం లో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా వైద్య సేవలు అందించనుందని తెలిపారు. సీఎం సహాయ నిధి ద్వారా ప్రతి పేదవానికి కార్పొరేట్ వైద్యం అందుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మేకల రామకృష్ణ రెడ్డి, యువజన నాయకుడు కొడవండ్ల ప్రశాంత్ రెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు చిలుకల సంతోష్, సరసాని వెంకట్ రెడ్డి, మండల నాయకులు ఉప్పునూతల వెంకటేశం యాదవ్, ఎన్ ఎస్ యూ ఐ మండల అధ్యక్షుడు నారి మహేష్, జిల్లా సీనియర్ నాయకులు మేకల సంజీవ రెడ్డి, పెద్దిరెడ్డి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్ EDITORIAL

## హెచ్ఐవి వ్యాక్సీన్ కోసం ఎదురుచూపులు...!




ప్రభాత సూర్యుడు డెస్క్ : విశ్వసమాజాన్ని వణికిస్తున్న ముఖ్య ప్రాణాంతక వ్యాధుల్లో హెచ్ఐవి-ఏయిడ్స్, ఎబోలా, క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైనవి ముందు వరుసలో ఉన్నాయి. 'హూమన్ ఇమ్యునో వైరస్ (హెచ్ఐవి)' సోకడం ద్వారా వ్యాపించే వ్యాధిని 'అర్జిత వ్యాధి నిరోధశక్తి లోప కారణ బహువ్యాధి లక్షణం (అక్వేర్డ్ ఇమ్యునో డెఫిసియెన్సీ సింద్రోమ్) లేదా ఏయిడ్స్' అని పిలుస్తారు. ప్రపంచవ్యాప్తంగా 39 మిలియన్లు, ఇండియాలో 2.3 మిలియన్ల హెచ్ఐవి-ఏయిడ్స్ సోకిన బాధితులు ఉన్నారని, 2019లోనే 1.7 మిలియన్ల మందికి సోకిందని గణాంకాలు తెలుపుతున్నాయి. నేటికీ ఏయిడ్స్‌ను శాశ్వతంగా కట్టడి చేయగల ఎలాంటి టీకా మందు అందుబాటులో లేనప్పటికీ వైద్య ఆరోగ్య, శాస్త్రసాంకేతిక సమాజం ఏయిడ్స్ టీకాను రూపొందించే క్రమంలో తీవ్ర పరిశోధనల్లో మునిగి ఉంది. ఏయిడ్స్ వ్యాధి, హెచ్ఐవి నివారణ పట్ల సంపూర్ణ అవగాహన, ఏయిడ్స్ రోగులకు చేయూత నిచ్చే సేవామూర్తులను అభినందించడంతో పాటు వ్యాక్సీన్ రూపొందించే శాస్త్రజ్ఞుల ప్రయత్నాల పట్ల ప్రపంచ మానవాళికి అవగాహన కల్పించడం కోసం ప్రతి ఏటా 18 మే రోజున 'ప్రపంచ ఏయిడ్స్ టీకా అవగాహన దినం' జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది.

18 మే 1997 రోజున అమెరికాలోని మోర్గాన్ స్టేట్ యూనివర్సిటీ సమావేశంలో పాల్గొన్న నాటి అధ్యక్షుడు బిల్ క్లింటన్ మాట్లాడుతూ, ఏయిడ్స్ వ్యాధిని రూపుమాపగల వ్యాక్సీన్‌ను రూపొందించాలని శాస్త్రజ్ఞులను విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన సమాజం 18 మే 1998 రోజు నుంచి ప్రతి ఏటా "ప్రపంచ ఏయిడ్స్ టీకా అవగాహన దినం" జరుపుకోవడం ప్రారంభించారు. అరక్షిత అక్రమ లైంగిక సంబంధాలు, రోగి రక్తం ఆరోగ్యవంతుల రక్తంలో కలవడం, తల్లి నుంచి శిశువుకు హెచ్ఐవి సోకే ప్రమాదం ఉందని మనకు తెలుసు. ఏయిడ్స్‌ను పూర్తి స్థాయిలో నిలువరించగల ఔషధాలు నేటికీ అందుబాటులో లేవు. హెచ్ఐవి-ఏయిడ్స్‌కు ఏకైక ఔషధం టీకా మందు మాత్రమే అని ప్రపంచ మానవాళి నమ్ముతున్నది. ప్రపంచ ఏయిడ్స్ టీకా దినం వేదికగా స్వచ్ఛంధ కార్యకర్తలు, సంఘ సేవకులు, ఆరోగ్య సిబ్బంది, టీకా రూపొందించే యజ్ఞంలో అవిశ్రాంత కృషి చేస్తున్న శాస్త్రసాంకేతిక నిపుణులను గుర్తించి, కృతజ్ఞతలను తెలియజేయడం జరుగుతుంది. రాబోయే రోజుల్లో సురక్షిత, ప్రభావశీల హెచ్ఐవి-ఏయిడ్స్ టీకా అందుబాటులోకి వస్తోందని పరిశోధనా ఫలితాలు తెలియజేస్తున్నాయి.

హెచ్ఐవి వైరస్ అతి వేగంగా పరివర్తనం చెందే స్వభావం కలిగి ఉన్న కారణంగా టీకా మందు అభివృద్ధికి ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ఫిబ్రవరి 2021లో న్యూయార్క్ 'ఐఏవిఐ - స్క్రిప్స్ రీసెర్చి ఇనిస్టిట్యూట్' చేస్తున్న పరిశోధనల్లో ఏయిడ్స్ వ్యాక్సీన్ రూపొందించే ప్రయత్నాలలో కొంత పురోగతి సాధించడం సంతోషించదగిన పరిణామం.

కరోనా వైరస్‌కు టీకా రూపొందించిన మోడెర్నా - ఫైజర్ కంపెనీలు వ్యాక్సీన్ కోసం ఎంచుకున్న యం-ఆర్‌యన్ఏ ప్రక్రియను అనుసరించి హెచ్చ్ఐవి-ఏయిడ్స్ టీకాను రూపొందించే పరిశోధనలు సత్ఫలితాలను ఇస్తున్నాయని తెలుస్తున్నది. ఈ పద్ధతిలో హెచ్ఐవి టీకా రూపొందితే, ఇదే పద్ధతిలో డెంగ్యూ, ఇన్ఫ్లుయెంజా, జికా, హెపటైటిస్-సి, మలేరియా లాంటి వ్యాధుల కట్టడికి కూడా టీకాలను రూపొందించడానికి మార్గం సుగమం అవుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. హెచ్ఐవి-ఏయిడ్స్ మ్యుటేటింగ్ టీకాలతో యాంటీబాడీలను ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగిన రోగనిరోధక కణాల తయారీని ఉత్తేజ పరిచడంలో 'జర్మ్‌లైన్ టార్గెటింగ్' ప్రక్రియలో సఫలీకృతం కావడం విశేషం. ఈ పరిశోధనల్లో తొలి దశ క్లినికల్ ట్రయల్స్-1లో 48 మంది పాల్గొనగా, అందులో 47 మందికి ఆశించిన ఫలితాలు కనిపించాయని, ఇదే క్రమంలో ఫేజ్ ఫైనల్ ట్రయల్స్ సత్ఫలితాలను ఇచ్చిన యెడల హెచ్ఐవి-ఏయిడ్స్ టీకా రావడానికి మరెంతో సమయం పట్టదని తెలుస్తున్నది. హెచ్ఐవి-ఏయిడ్స్ టీకా మందు తయారీ మహాయజ్ఞంలో శాస్త్రజ్ఞులు విజయవంతం కావాలని, ఏయిడ్స్ రహిత ప్రపంచ సమాజాన్ని నిర్మించాలనే సంకల్పం కలిగిన 'ఐఏవిఐ-స్క్రిప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్'కు ముందస్తు శుభాకాంక్షలు తెలుపుదాం. హెచ్ఐవి-ఏయిడ్స్ గూర్చి తెలుసుకుందాం, వైరస్ వ్యాప్తిని అరికడదాం.

## వీటిని డైట్‌లో చేర్చుకుంటే.. ఖచ్చితంగా బరువు తగ్గుతారు..



ప్రభాత సూర్యుడు : ఆరోగ్యం : భారతీయ వంటకాల్లో ఉపయోగించే మసాలాలు చాలా ఫేమస్. వీటిని కేవలం వంటలకు మాత్రమే కాకుండా.. ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. పూర్వం మందులు సరిగ్గా లేనప్పుడు.. వీటినే చికిత్సకు ఉపయోగించేవారు. ఈ మసాలాల్లో లవంగాలు కూడా ఒకటి. లవంగాలను పలు రకాల ఆహార పదార్థాల్లో ఉపయోగిస్తూ ఉంటారు. లవంగాల్లో ఎన్నో ఆరోగ్య కరమైన పోషకాలు ఉన్నాయి. వీటితో అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. లవంగాల్లో పలు రకాల యాంటీ ఆక్సిడెంట్లు కూడా లభ్యమవుతాయి. లవంగాలు తీసుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. దీని వల్ల పలు రకాల సీజనల్ వ్యాధులతో పోరాడే శక్తి లభిస్తుంది. లవంగాలతో నోటి ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరచుకోవచ్చు. దంతాలు, చిగుళ్ల సమస్యలు, నోటి దుర్వాసన తగ్గించుకోవచ్చు. లవంగాల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతో... శరీరంలోని ఫ్రీ రాడికల్స్ సమస్యను తగ్గించుకోవచ్చు. వీటితో క్యాన్సర్, గుండె జబ్బులు, డయాబెటీస్ వంటి వాటిని కంట్రోల్ చేయవచ్చు. లవంగాలతో ముఖ్యంగా బరువు కూడా తగ్గొచ్చు. వెయిట్ లాస్ అయ్యేందుకు చాలా రకాలుగా లవంగాలను యూజ్ చేయవచ్చు. రాత్రి పడుకునే ముందు గ్లాస్ నీటిలో రెండే లేదా మూడు లవంగాలను వేసి.. ఉదయం తాగాలి. అదే విధంగా లవంగాలను పొడిలా చేసుకుని.. గోరు వెచ్చని నీటిలో కలిపి అయినా తీసుకోవచ్చు. లవంగాలతో టీ కూడా తయారు చేసుకుని తాగవచ్చు. ఇలా ఎలా తీసుకున్నా వెయిట్ లాస్ అవుతారు.

## చిన్నారులు నీరసంగా ఉంటున్నారా.?



ప్రభాత సూర్యుడు : ఆరోగ్యం : ఓవైపు వర్షం పడుతూనే, మరోవైపు ఎండలు దంచికొడుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. దీంతో పెద్దలే నీరసంతో ఇబ్బందిపడే పరిస్థితులు ఉన్నాయి. అలాంటిది చిన్నారుల గురించి ప్రత్యేకంగా చెప్పేది ఏముంది. విపరీతమైన ఎండల కారణంగా చిన్నారులు పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఎండ తీవ్రత కారణంగా విపరీతమైన దాహం వేస్తుంది. దీంతో ఎక్కువగా నీళ్లు తాగుతున్నారు. ఈ కారణంగా ఆహారం తీసుకోవడం సహజంగానే తగ్గిపోతుంది. ఈ కారణంగానే చిన్నారులకు అందాల్సిన పోషకాలు లభించడం లేదు. మరి ఇలాంటి పరిస్థితుల్లో చిన్నారులకు పోషకాలు సరిగ్గా అందాలంటే ఈ సమ్మర్‌లో చిన్నారులకు కొన్ని రకాల పండ్లను కచ్చితంగా అందించాలి. అవేంటో ఇప్పుడు తెలుసు కుందాం.. స్ట్రాబెర్రీ ద్వారా పోషకాహారం ఎక్కువగా లభిస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది పిల్లలను యాక్టివ్‌గా ఉండేలా చేస్తుంది. ఇన్‌స్టాంట్ ఎనర్జీని అందిస్తుంది. నీటి శాతం పుష్కలంగా ఉండే పుచ్చకాయను చిన్నారుల కు కచ్చితంగా అందించాలి. ఇందులో పుష్కలంగా లభించే పొటాషియం, విటమిన్ ఎ, విటమిన్ సిలు ఆరోగ్యాన్ని కాపాడడంలో ఉపయోగపడుతాయి. అలాగే దాహాన్ని తీర్చడంతో పాటు కడుపు లైట్‌గా ఉండేలా చేస్తుంది. ఆటల్లో పడి డీహైడ్రేషన్ సమస్యకు చెక్ పెట్టొచ్చు. బొప్పాయి జీర్ణక్రియకు చాలా మంచిది. ఇందులోని పాపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది, ఇది ఆహారాన్ని జీర్ణం చేయడానికి సహాయపడు తుంది. ఇందులో పిల్లల ఆరోగ్యానికి అవసరమైన సి, ఎ విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. నీరసంతో ఇబ్బంది పడే వారికి ఇన్‌స్టాంట్ ఎనర్జీ లభిస్తుంది. వేసవిలో పుష్కలంగా లభించే మామిడి పండ్లను చిన్నారులు ఎంత ఇష్టంగా తింటారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇందులో ని విటమిన్ సి, ఎలు చర్మం.. కళ్ల ఆరోగ్యా న్ని రక్షిస్తుంది. అంతేకాకుండా మామిడి పండు తినడం వల్ల పిల్లలకు తక్షణ శక్తి లభిస్తుంది. కర్భూజ కూడా ఆరోగ్యాన్ని సంరక్షిస్తుంది. ఇందులోని నీటి శాతం పిల్లలను నిత్యం హైడ్రేట్‌గా ఉంచుతుంది. ఇందులో పుష్కలంగా లభించే విటమిన్ ఏ, బీ6, సీలు రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

PRINTED, PUBLISHED & OWNED BY CHERUKU UPENDAR, PRINTED AT AKSHAYA PRINTERS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNT-LOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EDITOR: CHERUKU UPENDAR, PUBLICATIONS AT HAMSA PUBLICATIONS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR(V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EMAIL: PRABHATHASURYUDUEDITOR@GMAIL.COM, RNI: TELTEL12215